క్లుప్తంగా

వరి ధాన్యం ట్రాక్టర్‌బోల్తా

మక్తల్: మండలంలోని కర్ని పెద్ద చెరువు కట్ట వద్ద వరిధాన్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ మంగళవారం బోల్తాపడింది. ఘటనలో ఎవరికి ప్రమాదం జరగలేదు. ట్రాక్టర్ పంచదేవ్‌పాడు గ్రామానికి చెందిన చిన్నబాలకిష్టప్పదని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బోల్తా పడిన సమయంలో 60 క్వింటాళ్ల ధాన్యం ట్రాక్టర్‌లో ఉన్నట్లు వివరించారు.

వివాహిత అదృశ్యం కేసు నమోదు

కోస్గి: ఓ వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత ఈ నెల 3న అర్ధరాత్రి ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయారు. ఆమె కోసం కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె భర్త ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ తెలిపారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక



నారాయణపేట: తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నేరియన్స్ అసోసియేషన్ (టీఎన్‌జీవీఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేశ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మిట్టె శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రాకేశ్, అసోసియేట్ అధ్యక్షుడిగా వసుదేవుడు, కోశాధికారిగా షేక్ రసూల్, ఉపాధ్యక్షులుగా రవికుమార్, జె.శివప్రసాద్, కృష్ణశ్రీ, జాయింట్ సెక్రటరీలుగా రాధిక, డి.వినయ్, వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆంజనేయులు, పబ్లిసిటి సెక్రటరీగా మౌనిక, కార్యవర్గ సభ్యులుగా ఎం.చంద్రశేఖర్, జె.ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఎన్నికలో బాధ్యులుగా కేతవత్ రతన్, సుధాకర్‌గౌడ్, జిల్లాకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్లకు సన్మానం

దామరగిద్ద: పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మండలంలోని మల్‌రెడ్డిపల్లికి చెందిన మాణిక్యప్ప, సజనాపూర్‌కి చెందిన మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు అభిమానులు వారిని శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా వెంకటరాములు



ఊట్కూరు: గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం మత్స్యసహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా బోగిని వెంకట్‌రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి టైటస్‌పాల్ సమక్షంలో 9మంది డైరెక్టర్‌లు కలిసి కమిటీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వెంకటస్వామి, కార్యదర్శిగా వసంతకుమార్ ఎన్నికయ్యారు. నాయకులు ఎం నర్సింహులు, సత్యనారాయణ, జయదేవ్, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

13న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్వ: మండల పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 13న ప్రారంభించనున్నట్లు చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, విండో డైరెక్టర్‌లు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్ గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి ఈసం కుమార్‌గౌడ్ కు నర్వ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నర్వ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి అభ్యర్థన మేరకు రూ. 50 వేలు అందజేశారు. లక్ష్మీకాంత్‌రెడ్డిని విద్యార్థి తండ్రి ఈసం నర్సిములుగౌడ్, మండల విద్యావేత్తలు, పెద్దకడ్మూర్ గ్రామ ప్రజలు అభినందించారు.

పనుల పరిశీలన

మరికల్: మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. మరికల్‌లో నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ పనులకు ప్రభుత్వం రూ. 7 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డిప్యూటీ ఈఈ నరేందర్, ఏఈ వెంకటేష్, రామస్వామి పాల్గొన్నారు.

పూలే సేవలు ఆదర్శనీయం

సాక్షి నెట్‌వర్క్ : మహాత్మాజ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయమని అఖిల పక్షాల నాయకులు అన్నారు. మంగళవారం ధన్వాడలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థులు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఉమేష్, నర్సిములునాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు

గోటూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాజ్‌కుమార్, బాలరాజు, మొగులయ్య, రాజేష్‌కుమార్, శ్రీను, అంజనేయులు, యాసిన్‌ఖాన్, సంజన, రాంరెడ్డి, సుభాన్‌ఖాన్, రాజన్న, మోహన్‌బాబు ఉన్నారు.

జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్‌రాం, ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు కాశప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి సాయిలు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్ రాములు, మార్కెట్ చైర్మన్ రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.



రాయికోడ్‌లో విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

ఊట్కూరులో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోస్గిలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షుడు బ్యాగరి రాములు, బీసీ సంఘం నాయకులు నర్సిములు, బస్వరాజ్, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ సమితి ప్రతినిధులు సీబీ వెంకటేష్, లక్ష్మణ్, సంఘాల నాయకులు పూర్ణచందర్ యాదవ్, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

మద్దూరులో ఎంపీపీ విజయలక్ష్మి, తహసీల్దార్ చింత రవి, ఎంపీడీఓ విజయలక్ష్మి, పశువైద్యాధికారి రాఘవేందర్, బీసీ సంఘం నాయకులు బస్వరాజ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ అన్నారు. పూలే జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలన్నారు. చంద్రయ్య, చెన్నయ్య, అశోక్, బాల్‌చందర్, శ్రీను, నర్సింహా, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

కృష్ణా మండల పరిధిలో మూడుమాల్‌లో నిర్వహించిన వేడుకల్లో పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వీఆర్‌ఏ మహాదేవ్, నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్‌లో అంబేద్కర్ సంఘం నాయకులు సగరం రమేష్, వేణుగోపాల్, రఘు, మహేష్, అంజి, మారెప్ప, కృష్ణ, మధు పాల్గొన్నారు.

రాయికోడ్‌లో నిర్వహించిన సావిత్రిబాయి, జ్యోతిబాపూలే విగ్రహాల ఆవిష్కరణకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. విగ్రహాలను ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. సర్పంచ్ సుశీల, ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, బీఎస్పీ నాయకులు శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మీనారాయణ, విండో వైస్ చైర్మెన్ లక్ష్మన్న, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, దండు అయ్యప్ప, వివిధ పార్టీల నాయకులు, నిర్వాహకులు ఉపాధ్యాయులు మల్లేష్, శంకర్, గోపాల్, రామంజనేయులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో..



ధన్వాడలో



ముడుమాల్‌లో..



మాగనూర్‌లో..



ఊట్కూరులో ..



మద్దూరులో..



కోస్గిలో..



బీజేపీ పార్టీ కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో..



రాయికోడ్‌లో విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రజలు

పల్లె పల్లెకు బీజేపీ



మరికల్: మండలంలోని ఎలిగండ్లలో పల్లెపల్లెకు బీజేపీ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని మంగళవారం పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లను మార్చుకొని అమలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వేణు, రమేష్, చెన్నయ్య, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

నారాయణపేట రూరల్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ ఎండీ ఆరీఫ్ సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోవద్దన్నారు. అనుమానం 193కు లేదా డయల్ 100, 112లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, హోంగార్డులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి

కోస్గి: ప్రభుత్వం ప్రజల చెంతకే వచ్చి కంటి సమస్యలను గుర్తించి, వైద్యం అందించేందుకు కంటి వెలుగు పేరుతో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ప్రజలు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు, కౌన్సిలర్ జనార్దన్‌రెడ్డి, మేనేజర్ శంకర్ నాయక్, నాయకులు రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

నర్వ: మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం మంగళవారం నర్వలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ పెద్దింటి సంధ్య, వైస్ ఎంపీపీ వీణావతి, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, బీసీ సంఘం నాయకులు సుధీర్, అయ్యలప్పయాదవ్, గడ్డంనర్సిములు, హన్మంతురెడ్డి, మల్లేష్‌యాదవ్, దండు అయ్యప్ప, డా.శంకర్, గుడిసె వెంకటయ్య, మాసన్నగౌడ్, రఫీ, జబ్బార్, తదితరులున్నారు.

ఘనంగా ఊరడమ్మ జాతర



దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్ గ్రామంలో వెలసిన ఊరడమ్మ మాత జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఉదయం గ్రామంలతో పల్లకీసేవ చేపట్టారు. శివారులోని పెదబావి నుంచి జల్దిబిందె తీసుకువచ్చారు. సాయంత్రం బోనాలు, ప్రత్యేక నైవేద్యాల సమర్పణ చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచి రెనిపట్ల, పొలిచల్లడం కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ముళ్లపొదల తొలగింపు

మరికల్: 'గ్రామీణ బస్టాండ్లను శుభ్రం చేయాలని' ఈ నెల 7న సాక్షిలో కథనం ప్రచురితమైంది. ఈ మేరకు కథనానికి స్థానిక పాలకులు స్పందించారు. పస్పుల బస్టాండ్ చుట్టూ విపరీతంగా పెరిగిన ముళ్లపొదలను మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహదేవమ్మ మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం చర్యలు చేపట్టామని వివరించారు.



పరిశుభ్రంగా మారిన పస్పుల బస్టాండ్

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు

మాగనూర్: సీపీఆర్ నేర్చుకుంటే 50 శాతం మందిని బతికించవచ్చని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మాగనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సీపీఆర్‌పై నిర్వహించిన అవగహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సీపీఆర్ నేర్చుకుని ప్రాణాలు కాపాడుదామని అన్నారు. డాక్టర్ రాఘవేంద్ర, మాగనూర్ ఎస్‌ఐ నరేందర్, సర్పంచ్ రాజు, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ రంజిత్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోస్గి: ప్రాథమిక వైద్యంగా ప్రాచుర్యం పొందుతున్న సీపీఆర్ విధానంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడవచ్చని గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిష్టమ్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పీహెచ్‌సీలో ఆశాలు, ఏఎన్‌ఎంలకు సీపీఆర్ విధానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మధుకర్ రావు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీషపాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తికి చెందిన శంకరమ్మకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.23,500 చెక్కును ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కుల రూపంలో ప్రభుత్వం నేరుగా డబ్బులను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మైపాల్‌రెడ్డి, జైప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

సేవాభావం పెంపొందించుకోవాలి

మక్తల్: ప్రతి ఒక్కరు సేవాభావం పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ గవర్నర్ రఘు అన్నారు. మంగళవారం పట్టణంలో క్లబ్ జోన్ సమావేశం నిర్వహించారు. సభ్యులు సురేష్, సూర్యప్రకాష్, శ్రీరామ్, రవికుమార్, జోన్ చైర్మన్ రమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ

మక్తల్: పట్టణంలో మక్తల్ నియోజకవర్గ కోర్డినేటర్ కర్నిగంగాధర్ చేతుల మీద టీ సేవ లోగోను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి టీ సేవ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలు, పేపర్ లీకేజీపై 17న 48 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. వైఎస్సార్‌టీపీ అధినేత షర్మిల ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందన్నారు. మండల అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



జాయమ్మ చెరువుకు నీళ్లు అందిస్తాం

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- అట్టహాసంగా మార్కెట్ పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం
- హాజరైన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



ప్రమాణ స్వీకారం చేస్తున్న వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, డైరెక్టర్లు

నారాయణపేట: పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నారాయణపేట జాయమ్మ చెరువుకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నారాయణపేట మెయిన్ కెనాల్ అని నామకరణం చేశారని...త్వరలోనే టెండర్లు వేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వివరించారు. పేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వనజ, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. పాలక వర్గం తొలి దళిత మహిళ చైర్‌పర్సన్‌గా మోసటి జ్యోతి, వైస్ చైర్మన్‌గా లక్ష్మీకాంత్‌తో పాటు డైరక్టర్లతో డీఎంఓ బాలమణి ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్‌యార్డు 1952లో ఏర్పాటు చేశారని అన్నారు. 2001లో స్థాన చలనం చేస్తూ పదకొండున్నర ఎకరాల్లో నూతన యార్డు సముదాయాన్ని నిర్మించగా 47 దుకాణాల్లో క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాను సాధించడంతోనే పేటలో మార్కెటింగ్ వ్యవస్థ మరింత అభివృద్ధి చెందిందన్నారు. మార్కెట్ పరిధిలో 9 రైస్‌మిల్లులు ఉండగా కొత్తగా 6 మిల్లులు ఏర్పాటు అవుతాయన్నారు. అదేవిధంగా నాలుగు పత్తి జిన్నింగ్ మిల్లులు ఉన్నాయన్నారు. 2019 నుంచి ఏటా మార్కెట్ ఆదాయం టార్గెట్‌ను మించి వస్తుందన్నారు. 2022–23లో టార్గెట్ రూ.3 కోట్లు ఉండగా 4.38 కోట్లు వచ్చిందని, ఈ ఏడాది రూ.3.60 కోట్లు లక్ష్యం పెట్టుకోగా రూ.5 కోట్లకు చేరుకోవాలని నూతన కమిటీకి సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌కు సంబంధించి ట్రెజరీలో రూ.5.70 కోట్లు జమ ఉన్నాయన్నారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నూతన పాలకవర్గం ఐక్యంగా ముందుకు సాగుతూ యార్డుకు ఆదాయం పెంచాలన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, అధికారులు, బీఆర్‌ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు

లబ్ధిదారుల వాటా ఖాతాలో జమచేయాలి

మద్దూరు: రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులు వీలైనంత త్వరగా తమ వాటా రూ. 43,750 లను ఖాతాలో జమచేయాలని మండల ప్రత్యేకాధికారి, ఆర్‌డీఓ రాంచందర్ తెలియజేశారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షత గొర్రెల పంపిణీపై అవగాహన కల్పించారు. మండలంలో 1196 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రవి, పశువైద్యాధికారి రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: గొర్రెల పంపిణీ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణామాచారీ అన్నారు. మంగళవారం లబ్ధిదారులకు సమావేశం నిర్వహించారు. మండలంలో 1411 మందిని ఎంపికచేశామన్నారు. అనంతరం ప్రభుత్వ మైదానాన్ని, హాస్టల్‌లను తనిఖీ చేశారు. ఎంపీడీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీపై గొర్రెల సంఘాల నాయకులతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సద్గుణ మాట్లాడుతూ మండలంలో 13 సొసైటీలు ఉన్నాయని రెండవ విడతలో 762 యూనిట్లకు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. రూ.43750తో ప్రభుత్వానికి డీడీ కట్టిన వారికి గొర్రెలను అందజేస్తారని తెలిపారు. ముందుగా ఎవరు కడితే వారికి అందజేస్తామని అన్నారు. మండల ప్రత్యేక అధికారి రాజాప్రతాప్, పశువుల డాక్టర్ బెంజిమన్, ఎంపీటీసీలు ఉమేష్, మాధవితో పాటు గొర్రెల సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సద్గుణ